క్లుప్తంగా

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

ఖానాపురం : మండలంలోని రంగాపురం కోదండరామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 4 నుంచి సప్తమ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు బుధవారం తెలిపారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం సీతారామచంద్రస్వామి తిరుకళ్యాణ వేడుకలను నిర్వహించి ఊరేగింపు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆలయానికి గంట బహూకరణ

పర్వతగిరి: మండలంలోని వడ్లకొండలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి పోకల శంకర్–మమత దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతిష్ఠించనున్న అష్టధాతువులతో తయారు చేసిన ఐదు కిలోల గంటను బుధవారం శంకర్–మమత దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, ఎంపీటీసీ అత్తి రేవతికుమార్, వద్దే కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

'మెపా' క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లబెల్లి : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన తెలుగు సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మండలంలోని మేడపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం మీడియా రాష్ట్ర కన్వీనర్ సంకెళ్ల మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల విద్యా, ఉద్యోగ సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలన్నారు. అందుకు 'మెపా' సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తాడబోయిన స్వామినాథ్, గందె రాజు, గొర్రె రాజు, సంకెళ్ల సదయ్య, ఓంప్రకాశ్, గందె శివ, కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

సంగెం : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కాపులకనిపర్తి సబ్‌స్టేషన్ ఆవరణలో ఈనెల 4న వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీఈ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. సంగెం, గీసుకొండ మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు శుక్రవారం ఉదయం 10 గంటలకు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఆయన కోరారు.

భూముల వేలాన్ని విరమించుకోవాలి

వర్ధన్నపేట: హెచ్‌సీయూ భూముల వేలంను ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విచారకరమన్నారు. భూముల అమ్మకాలను నిలిపివేయాలని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు వివేకానంద, జంగిలి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఈగ శ్రీహరికి నివాళి



వర్ధన్నపేట : భారతీయ నాటక కళాసమితి వ్యవస్థాపకుడు ఈగ శ్రీహరి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నాటక కళాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎండీ అప్సర్, ఈగ సాంబయ్య, సభ్యులు నాటక కళాసమితి ఆవరణలో ఉన్న శ్రీహరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ నాటక కళాసమితి తెలుగు రాష్ట్రాల్లో పేరు గాంచారన్నారు. ఆనాడు శ్రీహరి నాటిన మొక్కనే నేడు మహావృక్షంగా మారి ఎందరో కళాకారులకు పుట్టినిల్లయిందని కొనియాడారు. ఆయన ఆశయాలతో నాటక కళాసమితిని ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు మాశెట్టి సోమయ్య, వడ్లకొండ రాజు, భాస్కర్, సంజీవరావు, శ్రీనివాస్, సుధీర్, కుమారస్వామి, యాకయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యం

- లక్షలు విలువచేసే గ్రీన్‌ల్యాండ్ స్థలాల్లో నిర్మాణాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని మునిసిపాలిటీ అధికారులు



లే ఔట్ చేయని వ్యవసాయ భూముల్లో అక్రమ నిర్మాణాలు

నర్సంపేట: లే ఔట్లు లేకుండా వ్యవసాయ భూములను నాలా కన్వెన్షన్ చేయకుండా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మునిసిపాలిటీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. లక్షల విలువ చేసే గ్రీన్ ల్యాండ్ స్థలాల్లో అనధికారికంగా లేఔట్లు చేస్తూ ఇంటి నిర్మాణాలు కూడా చేస్తున్నప్పటికీ అధికారుల చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. మండలంలోని మహేశ్వరం శివారులో ఓ రైస్ మిల్లు వెనకాల అక్రమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోంది. నర్సంపేటకు చెందిన కొంత మందితో కూడిన వ్యాపార సంఘం బాధ్యులు ఇట్టి ప్లాట్లను కొనుగోలు చేయడంతో పాటు ఇంటి నంబర్లతో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. 69 మంది సభ్యులు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా నాలా కన్వెన్షన్ చేసుకోకుండానే విడివిడిగా రిజిస్ట్రేషన్లు చేసుకొని 2019లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకున్నా ఇంటి నంబర్లు పొందారు. లేఔట్ చేస్తే అధికారికంగా పది శాతం భూమిని పంచాయతీ రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన 12 గుంటల స్థలం గ్రీన్ ల్యాండ్‌గా చూపించి అధికారికంగా హక్కులు పొందాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి గ్రీన్ ల్యాండ్ గ్రామపంచాయతీకి కేటాయించకుండా పని పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఫిబ్రవరిలో మహేశ్వరం గ్రామం మునిసిపాలిటీలో విలీనం కావడంతో అప్పటి నుంచి నిర్మాణాలు ఊపందుకున్నాయి. ప్లాట్లను కేటాయించుకున్న వ్యక్తులు సిమెంటు నిర్మాణాలతో షెడ్లను కూడా ఏర్పాటు చేసుకొని పనులు చేపడుతున్నారు. ఈ తతంగంపై కొంత మంది ఫిర్యాదు చేసినప్పటికీ మునిసిపాలిటీ అధికారులు అంటీ ముట్టనట్లు ఉండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నాలా కన్వెర్షన్ ఉంది : దాసరి నర్సింహారెడ్డి, వర్తక సంఘం బాధ్యులు

ఓ రైస్ మిల్లు వ్యాపారి వద్ద నుంచి కొనుగోలు చేసిన భూమికి సంబంధించి నాలా కన్వెర్షన్ అనుమతి పొందాము. నాలా కన్వెర్షన్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నామని వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు. 69 మందికి ప్లాట్లు కేటాయించి 2019లోనే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నాం. మాకు విక్రయించిన రైస్‌మిల్లు వ్యాపారి తిరిగి అభ్యంతరాలు తెలుపుతూ రోడ్డు నిర్మాణంతో పాటు ఇతరత్రా అంశాలపై అక్రమంగా కోర్టుకు వెళ్లాడని, కిరాణా వర్తక వ్యాపార సంఘం సభ్యులందరం కష్టపడి సంపాదించుకున్న డబ్బులను వెచ్చించి ప్లాట్లను కొనుగోలు చేశామని తెలిపారు.

ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ: ప్రస్తుతం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి లేదని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని తన నివాసంలో గీసుకొండ, సంగెం మండలాలు, 15, 16, 17 డివిజన్లు, నియోజకవర్గంలోని మిగతా మండలాల బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15 నెలల్లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు పార్టీశ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాబు, మనోహర్, మాజీ జెడ్పీటీసీలు పోలీసు ధర్మారావు, సుదర్శన్‌రెడ్డి, సమన్వయ కమిటీ మెంబర్లు గోలి రాజయ్య, సుంకరి శివ, ముంత రాజయ్య, రమేశ్, కట్టయ్య, ప్రకాశ్, సదానందం, జైపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వీరాచారి పాల్గొన్నారు.

విగ్రహాల బహూకరణ



సంగెం : ప్రతీ యేటా శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహించేందుకు సీతారాముడు, లక్ష్మణుడు, హనుమంతుడు పంచలోహ విగ్రహాలను గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బానోత్ పద్మ శ్రీనివాస్‌ల కుమారుడు హరీష్ ఆంజనేయస్వామి దేవాలయానికి బహూకరించాడు. రూ.38 వేల విలువైన పంచలోహ ఉత్సవ విగ్రహాలను దేవాలయానికి అందించారు. హనుమాన్ భక్తుడు మడ్డి చేరాలు, మాజీ ఎంపీటీసీ పద్మ, జనగాం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బోగి రవి, శాబోత్ శంకరయ్య, రవి, మండల రాజు, సురేందర్, సదానందం, శశి తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

సంగెం : బలవంతంగా అదనపు బాధ్యతలు కేటాయించడాన్ని నిరసిస్తూ స్థానిక ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్యతో పాటు మండల పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. సూర్యాపేట జిల్లా మునగాల ఎంపీఓ శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు బలవంతంగా కేటాయించడంతో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాస్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రవీందర్, ఖలీల్, రమేష్, సునీత, శ్రావణి, సరిత పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం



సంగెం : గవిచర్లలో సన్నబియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



నర్సంపేట : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పాలాయి శ్రీనివాస్, ఆర్డీఓ ఉమారాణి

సాక్షి, నెట్‌వర్క్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం నిరుపేదలకు వరం లాంటిదని పరకాల పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్ర కాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, అన్నారు. సంగెం, వర్ధన్నపేట, నర్సంపేట, ఖానాపురం, పర్వతగిరి, నల్ల బెల్లి, నెక్కొండ, దుగ్గొండి మండలాల్లోని గ్రా మా ల్లో బుధవారం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యే యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్య క్రమాల్లో ఆర్డీఓలు ఉమారాణి, సత్యపాల్ డీఎస్‌ఓ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమమా, పార్టీ కార్యక్రమమా..

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాల్లో అధికారులతో పాటుగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను స్టేజీపై కూర్చోబెట్టడంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమా లేక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమా అని చర్చించుకున్నారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న

- కారింగుల సురేష్ గౌడ్



నెక్కొండ : పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వర్ధన్నపేటలో..



పర్వతగిరిలో..

నెక్కొండ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘ జిల్లా అధ్యక్షుడు కారింగుల సురేశ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పాపన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అడ్వైజర్ కదురు సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా నాయకుడు పోశాల వెంకన్నగౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూరి, లక్ష్మీనారాయణ, సట్ల నర్సింహులు, సాయిలు, కత్తి వేణు, సట్ల సమ్మయ్య, పెద్దగోని కవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్ సర్దార్ పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు జనార్ధన్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు రంగు కుమారస్వామిగౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమారస్వామిగౌడ్, శ్యామ్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు సారయ్యగౌడ్, పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

నర్సంపేట: కళాశాలలో అన్ని విభాగాలు ప్రతి సెమిస్టర్‌లో బోధనతో పాటు, యాక్షన్ ప్లాన్ ప్రకారం కొన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాశాల, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ మల్లం నవీన్ కోరారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ బైరి సత్యనారాయణ ఇన్‌స్టిట్యూషన్ యాక్షన్ ప్లాన్‌లోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి డిపార్ట్‌మెంట్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్, లైబ్రరీ, టీఎస్‌కేసీ, మహిళా సాధికారత విభాగం, కెరీర్ గైడెన్స్ లాంటి అంశాలలో చేసిన కార్యక్రమాలను రికార్డు చేస్తూ చేయాల్సిన కార్యక్రమాలను ప్రతి విభాగం ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ, ఎంఎంకె రహీముద్దీన్, ఎస్.కమలాకర్, ఎం.సోమయ్య, గాయత్రి, రాంబాబు, రాజీరు, రుద్రాణి, రజిత, భూక్య భద్రు, సంధ్య, పూర్ణచందర్, వీరన్న, గణేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గుట్కా అంబర్ ప్యాకెట్ల పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు

దుగ్గొండి : నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లను విక్రయిస్తున్న ఇరువురిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. మండలంలోని వెంకటాపురంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పక్కా సమాచారం మేరకు బొమ్మగాని రమేశ్, కందకట్ల రాము కిరాణా షాపుల్లో దాడులు చేయగా గుట్కా, అంబర్ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. రమేష్ వద్ద రూ. 3500, రాము వద్ద రూ. 3000 వేల విలువ గల ప్యాకెట్ల స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన పెద్ది కిరణ్ రెడ్డి తార్ వాహనం ప్రమాదవశాత్తూ బుధవారం డివైడర్‌పై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడంతో పెనుప్రమాదం త్రుటిలో తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. కిరణ్‌రెడ్డి వాహనాన్ని తన సమీప బంధువు వ్యక్తిగత పనుల కోసం నల్లబెల్లి ప్రధాన రోడ్డుపైకి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో రోడ్డు పక్కన వాహనాన్ని నిలిపి తన స్నేహితులతో వాహనంలో కూర్చుని మాట్లాడుతున్నాడు. ప్రమాదవశాత్తూ గేర్ పడడంతో వాహనం డివైడర్‌పైకి దూసుకెళ్లింది. దీంతో వాహనం రెండు టైర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. ఈ ప్రమాదం నుంచి నరహరి ప్రాణాలు కాపాడుకునేందుకు పరిగెత్తే ప్రయత్నం చేయగా పక్కనే ఉన్న మురుగు కాల్వలో పడిపోవడంతో చేయి విరిగింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి



చక్రు (ఫైల్)

నెక్కొండ: తనకు జీవితాంతం తోడుండాల్సిన భార్య మృతి చెందడంతో ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి తనువు చాలించిన సంఘటన బుధవారం మండలంలోని గొట్లకొండలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. గొట్లకొండ శివారు సూర్య తండాకు చెందిన బానోతు చక్రు (67) భార్య సోమ్లి గతేడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా భార్య లేని లోటుతో ఒంటరినయ్యానని మనోవేదనకు గుర్యాడు. దీంతో మార్చి 26న రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడని ఎస్సై పేర్కొన్నారు. మృతుడి కుమారుడు సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక స్థితిగతులను పెంపొందించడమే లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



కొలన్‌పల్లిలో వాటర్‌షెడ్‌యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి : మహిళలకు వడ్డీలేని రుణాలను అందించి ఆర్థిక స్థితిగతులను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొలన్‌పల్లిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాటర్‌షెడ్‌యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత, నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలను నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలు రూ.2కోట్ల 9లక్షల 27వేల చెక్కులను పంపిణీ చేశారు. మహిళలకు స్వయంసహాయక సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా హార్టికల్చర్ అధికారి సంగీత, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఏపీఎం కిరణ్‌కుమార్, ఏపీఓ కుమార్‌గౌడ్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి వ్యాధుల బారిన పడొద్దు



నీటిశుద్ధి కేంద్రం ప్రారంభిస్తున్న ఎంఈఓ లింగారెడ్డి

పర్వతగిరి: నానాటికి భూగర్భ జలాలు అడుగంటుతూ కలుషితమవుతున్నాయని, ఇట్టి కలుషితమైన నీటిని తాగడం వల్ల ఫ్లోరైడ్ ప్రభావితమై పలు రకాల వ్యాధులకు గురవుతారని ఎంఈఓ జి.లింగారెడ్డి అన్నారు. మండలంలోని రోళ్లకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ(కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో మంచినీటి జలశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యను గుర్తించిన కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఈ పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని మరికొన్ని పాఠశాలలకు కూడా ఈ సదవకాశాన్ని కల్పించాలని ఫౌండేషన్‌ను కోరారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెట్లోజు సురేష్‌బాబు, డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సీహెచ్.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఎం.సుశీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ బాధ్యులు



జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బార్ అసోసియేషన్ బాధ్యులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట కోర్టు 2025–26 బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా నర్సంపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి వెంకటచంద్రను మర్యాదపూర్వకంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం నూతన కార్యవర్గానికి జడ్జి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనప్రేమి మొక్కలు నాటించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవరావు, అంబటి శ్రీనివాస్, తొగరు నర్సింహారెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, రవి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి దాస్యం రంగనాథస్వామి, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

గొప్పలు చెప్పకోవడం మానుకోవాలి



నర్సంపేట : ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



దుగ్గొండిలో..



ఖానాపురం : మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

సాక్షి, నెట్‌వర్క్ : కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ప్రతి వ్యక్తికి 5 కిలోలు అందిస్తున్న సన్నబియ్యం తమవని గొప్పలు చెప్పుకోవడం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గట్టికొప్పుల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు రాజేందర్, రాజశేఖర్, అశోక్, గూడూరు సందీప్ అన్నారు. మండల కేంద్రాల్లో ప్రధాని మోదీ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు రూ.10 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. మోదీ చిత్రపటాన్ని రేషన్‌షాపు వద్ద ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కోరారు. కార్యక్రమాల్లో బీజేపీ మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు

పర్వతగిరి : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మేనత్త, వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు తల్లి తక్కళ్లపల్లి సుభద్రదేవి ఇటీవల మృతి చెందింది. బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ జిల్లా నాయకులు మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, తదితరులు ఉన్నారు.

గీసుకొండ: మండలంలోని సూర్య (దూద్య)తండాలో మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్ తల్లి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి రూ.10 వేల నగదు పంపించగా నాయకులు అల్లం మర్రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్‌లు బుధవారం బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అందించారు. నాయకులు మంద రమేశ్, భిక్షపతి, సరోజన, స్వామిచౌహాన్, బాదావత్ అమ్మి, రవీందర్, తిరుపతి, మోహన్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న దయాకర్ రావు

హన్మకొండ: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 13 డివిజన్లు, హసన్‌పర్తి మండల బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ కు భారీగా జనాన్ని సమీకరించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఎల్లావుల లలితాయాదవ్, రాధికారెడ్డి, రాజునాయక్, రమేష్, చింతల యా దగిరి, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, శ్రీధర్, రఘు, జయపాల్ రెడ్డి, రాజశేఖర్, నేరెళ్ల రాజు, దండు అశోక్ యాదవ్, సాను ధనుంజయ్ పాల్గొన్నారు.